Date: 20.07.2018

పత్రికా ప్రకటన

జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రధమ బహుమతి పొందిన టెస్కాబ్

రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య (NAFSCOB) , ముంబయి, ప్రతి సంవత్సరము ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్ర సహకార బ్యాంకులకు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు మరియు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రతిభా పురస్కారాలు అందజేయుచున్నది.

జాతీయ స్థాయిలో 2016-17 సంవత్సరమునకు గాను ప్రస్తుతము ఉన్నట్టి 32 రాష్ట్ర సహకార బ్యాంకులలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచినందుకు గాను తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకునకు ప్రధమ బహుమతి అందజేయడం జరిగినది. శ్రీ కొండూరు రవీందర్ రావు, అధ్యక్షులు మరియు డా. నేతి మురళీధర్, ఎం.డి, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు తరపున ముంబయిలో ఈ పురస్కారం అందుకున్నారు.

అదే విధముగా దేశంలో ప్రస్తుతం పనిచేయుచున్న 371 జిల్లా సహకార కేంద్ర బ్యాంకులలో 2016-17 సంవత్సరమునకు గాను ఉత్తమ ప్రతిభ కనబరిచిన కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకునకు తృతీయ బహుమతి అందజేయడం జరిగింది . శ్రీ కొండూరు రవీందర్ రావు, అధ్యక్షులు మరియు శ్రీ N. సత్యనారాయణ రావు, సి.ఈ.ఓ కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు తరపున పురస్కారం అందుకున్నారు.

బారతదేశంలోగల 93,367 ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తాడ్లరాంపూర్ (నిజామాబాద్ జిల్లా) ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘానికి ద్వితీయ బహుమతి ప్రకటించి సుభాష్ యాదవ్ అవార్డును అందజేయడం జరిగింది. శ్రీ సోమ చిన్న గంగా రెడ్డి, అధ్యక్షులు మరియు శ్రీ బి. స్వామి, సి.ఈ.ఓ తాడ్లరాంపూర్ ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం తరపున ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకోవడం జరిగింది

శ్రీ కొండూరు రవీందర్ రావు గారి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రంలోని మూడంచల సహకార వ్యవస్థలో అన్ని అంచెలలోను ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మూడు పురస్కారాలు అందుకోవడం తెలంగాణ రాష్ట్ర సహకార వ్యవస్థ పని తీరుకు తార్కాణం.

ఫోటో వివరాలు:

జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభకై రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య ప్రకటించిన ప్రధమ బహుమతిని స్వీకరిస్తున్న టెస్కాబ్ అధ్యక్షులు శ్రీ కొండూరు రవీందర్ రావు, డా.నేతి మురళీధర్, మేనేజింగ్ డైరెక్టర్.